

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 19 ఫిబ్రవరి 2025 5 పేజీలు




### తాగు, సాగునీరు, విద్యుత్ సరఫరాను

## నిరంతరం పర్యవేక్షించాలి

### వీ.సీ ద్వారా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి దిశానిర్దేశం




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎక్కడ కూడా తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి సూచించారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించా లని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, రబీ పంటలకు సాగు జలాలు, సేద్యపు రంగంతో పాటు గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. జలాశయాలలో నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున వేసవిలో నీటి ఎద్దడి నెలకొనకుండా, లీకేజీలకు తావులేకుండా మంచినీటి సరఫరా వ్యవస్థను పటిష్టపర్చాలని సూచించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ (మిగతా 2లో)



### ప్రభుత్వ స్థలాల్లో

## ఆక్రమణలను వెంటనే తొలగించాలి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను గుర్తించి, తక్షణమే వాటిని తొలగించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఆయా ప్రదేశాలలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించేందుకు గాను కలెక్టర్ మంగళవారం నిజామాబాద్ నగర శివారులోని నాగారం, గుండారం ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా గుండారం గ్రామంలోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా పలు ఆక్రమణలు కలెక్టర్ గమనించారు. వెంటనే వాటిని తొలగించాలని, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పై రెండు ప్రదేశాలలోనూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి (మిగతా 2లో)



### వేసవికాలంలో మొక్కలను కాపాడుకునే

## బాధ్యత జిల్లా అధికారులదే

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వేసవి కాలం దృష్ట్యా మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం గాంధారి మండలం పేట్ సంగం గ్రామంలో రోడ్డుకిరువైపులా ఉన్న మొక్కలకు కలెక్టర్ నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉష్ణోగ్రత పెరుగుతున్న సందర్భంలో మొక్కలకు ప్రతీ రోజూ నీళ్ళు పోయాలని, మొక్కలను సంరక్షించాలని తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా మొక్కలను నాటాలని తెలిపారు. షిగ్రిగేషన్ షేడ్ నిర్వహణ సక్రమంగా లేదని, ఇంటింటి తడి పొడి చెత్త సేకరణ నిర్వహించాలని, వర్మి కంపోస్టు తయారు చేయాలని తెలిపారు. చెత్తను గీతలో వేయకుండా ఇతర దూర ప్రాంతంలో వేయడం పై ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు. వైకుంఠ ధామంలో మొక్కలను పెంచాలని సూచించారు. అనంతరం నర్సరీలో మొక్కల పెంపకం ను పరిశీలించారు. ఏయే మొక్కలు పెంచుతున్నారు, అవసరం మేరకు పెంచాలని తెలిపారు. ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టు లలో విద్యార్థులచే బోర్డుపై జవాబు రాబట్టిన కలెక్టర్ .పేట్ సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్ష లకు సన్నద్ధత పై హెడ్ మాస్టర్, టీచర్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉదయం 5 గంటలకే నిద్రలేవడం అలవాటు చేసుకోవాలని, ఉదయం పూట చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సబ్జెక్టు లో వారీగా రివిజ(మిగతా 2లో)



### అక్రమంగా గంజాయి రవాణా తరలిస్తున్న

## ముఠా గుట్టు రట్టు

### - పోలీసుల అదుపులో నిందితులు ఏఎస్పీ చైతన్య రెడ్డి

2లో

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**




## తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### - ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్

### - కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



# గత పాలనవద్దు – ప్రజాపాలనే ముద్దు

## -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుదురుపాక ప్రవీణ్ వెల్లడి

**సూర్య మోర్తాడ్**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ప్రజలు స్వేచ్ఛ వాయువును పీల్చుకుంటున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్బంధ నీడలో, దుర్భరమైన పరిస్థితులనుండి బయటపడి, ప్రజాపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, గత పాలన వద్దు, ప్రజాపాలనే ముద్దు అని అంటున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుదురుపాక ప్రవీణ్ అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రజా పాలనలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సేవలను, అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేని కొందరు ప్రజా ప్రతినిధులు ప్రతిదీ రాద్ధాంతం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తు చేశారు. కనీసం ప్రజలు నిరసనలు తెలపడానికి స్వేచ్ఛ లేదు, ప్రశ్నించే పరిస్థితి లేదు, ప్రజాప్రతినిధులను అడిగే హక్కు లేదు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఇలా నిర్బంధ పాలన నుండి బయటపడేందుకు ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పి, కాంగ్రెస్ పార్టీని ప్రజలు అధికారంలోకి తెచ్చారన్నారు. అప్పుడు ఎదుర్కొన్న ఇబ్బందులు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. అంతేకాకుండా ప్రజల హక్కులను కాలరాశారని, పత్రిక స్వేచ్ఛను తొక్కిపెట్టారని, విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేశారన్నారు.



ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు హక్కులు, సమాజ సేవ లపై, విద్యార్థుల భవిష్యత్తుపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం లోకి వస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఒకవైపు ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఒడిదొడుకులు ఎదుర్కొంటూ, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ పోతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వంపై నోటికొచ్చినట్లు మాట్లాడడం ఎంత మట్టుకు సబబు అని ప్రశ్నించారు. అంతగా ప్రజాసేవ చేయాలని ఉంటే సలహాలు,సూచనలు ఇచ్చి ప్రభుత్వానికి వారి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అంతేగాని వీరేదో 10 సంవత్సరాల పరిపాలనలో ఏదో సాధించినట్లు, సమస్యలన్నీ తీర్చినట్లు మాట్లాడడం మానుకోవాలన్నారు. ప్రతి విషయం ప్రజలు గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు సరైన రీతిలో బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ హక్కులను సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధులకు తెలుపుకునే అవకాశం ఇచ్చిందన్నారు. ఇదే అదునుగా తీసుకొని ఇట్టి స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ, కేవలం ప్రభుత్వాన్ని దూషించడానికి వేదికలను వాడుకుంటున్నారన్నారు. ఇప్పుడు రోడ్ల పై, వేదికల పై వ్యాఖ్యానిస్తున్న పెద్దలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రశ్నించే దమ్ము ఉండేనా, అప్పుడు ఏం చేశారని గుర్తు చేశారు. ప్రజలను, విద్యార్థులను, కార్మికులను రెచ్చగొడుతున్న మనస్తత్వాన్ని మానుకొని ప్రజలకు ఉపయోగపడే వాటిపై దృష్టి పెట్టాలని హితబోధ చేశారు. బిఆర్ఎస్ పార్టీకి తోడుగా అప్పుడప్పుడు బిజెపి నాయకులు సైతం వంతపాడుతున్నారని అన్నారు. ఎప్పటికప్పుడు మాట మారుస్తూ కాలం వెళ్ళదీయడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం తప్పు చేస్తే తప్పని చెప్పండి, మంచి చేస్తే మంచి చేశారని ఒప్పుకోండి, అంతేగాని ఏదో ఒకటి అనాలి కాబట్టి అంటున్నాం అనే విధానం సరైనది కాదన్నారు. ఇకనైనా కపట నీతి రాజకీయాలు మానుకొని ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలపై దృష్టి సారించాలని తెలిపారు. లేనియెడల ప్రజాక్షేత్రంలో మరోసారి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# గ్రామస్తులందరికీ అనుకూలంగా ఉండే స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

## - నాగిరెడ్డి పేట్ తహసిల్దార్ కార్యాలయానికి తరలివచ్చిన వాడి ప్రజలు

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని వాడి గ్రామంలో ఏర్పాటు చేయనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామస్తులందరికీ అనుకూలమైన స్థలంలో ఏర్పాటు చేయాలని కోరుతూ మండలంలోని వాడి గ్రామానికి చెందిన ఓ వర్గం ప్రజలు మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యానికి తరలివచ్చారు. ఈ మేరకు తహసిల్దార్ శ్రీనివాసరావుకు వారు వినతి పత్రాన్ని అందజేశా రు. మండలంలోని వాడి గ్రామంలో బి,ఆర్, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విష యమై ఇరు వర్గాల్లో స్థల వివాదం తలెత్తింది. స్థల వివాదం విషయాన్ని తెలుసుకున్న ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్, డీఎస్పీ శ్రీనివాసులు సోమ వారం గ్రామానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని అధికారులు ఎంపిక చేశారు. దీంతో అధికారులు ఎంపిక చేసిన స్థలంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై మల్లారెడ్డి తో కలిసి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ముగ్గు వేశారు, కాగా ఆర్డీవో ,డీఎస్పీ సమక్షంలో ఎంపిక చేసిన స్థలం అనుకూలంగా లేదని అధికారులు గ్రామ స్తులందరితో చర్చించి అందరికీ అనుకూలంగా ఉండే స్థలాన్ని ఎంపిక చేయాలని వారు కోరారు. అంత వరకు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పను లను చేపట్ట వద్దని వారు తహసిల్దార్ శ్రీనివాస శ్రీనివాస్ రావును, ఎస్సైని కోరారు. అనంతరం వారు జిల్లా కలెక్టర్ ను సంప్రదించి వినతి పత్రాన్ని అందజేసేందుకు కామారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లారు.

# పంచాయతీలకు నిధులను మంజూరు చేయాలి

**సూర్య రెంజల్**



మండలంలోని పంచాయతీ కార్యాలయాలకు నిధులను మంజూరు చేయాలంటూ రెంజల్ మండలం పంచాయతీ కార్యదర్శులు, మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో కు వినతి పత్రాన్ని అందజేసి, సమస్యలను తెలిపారు. పంచాయతీలకు సుమారు సంవత్సరం గడిచినప్పటికీ నేటి వరకు నిధులు లేకపోవడంతో, పంచాయతీల పాలన కొనసాగించడానికి ఇబ్బందిగా ఉందని, ఆర్థిక ఇబ్బ ంది తో గ్రామంలో పనులు జరగకపోవడంతో గ్రామ అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. సర్పంచుల పాలనను ప్రభుత్వం పొడిగించడంతో గ్రామ పంచాయతీలు అస్తవ్యస్తంగా మారుతాయి అన్నారు. పంచాయతీ కార్య దర్శుల రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు త్వరలో కూడా సమ్మెలోకి వెళ్లే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ వినతి పత్ర సమర్పణలో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు మహబూబ్ అలీ, కార్యదర్శులు రాజేంద్రావు, రాఘవేందర్ గౌడ్, శ్రీకాంత్ ,సాయిబాబా, నవీన్, శివకృష్ణ, సునీల్ తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

**సూర్య రెంజల్**



మండలంలో 2023- 2024 సంవత్సరంలో నిర్వహించిన టువంటి ఉపాధి హామీ పనుల తనిఖీ ప్రజావేదికను నిర్వహించినట్లు డిఆర్డిఏ పిడి సాయ గౌడ్ తెలిపారు. మంగళవారం రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. 2023-2024 సంవత్సరంలో జరిగినటువంటి ఉపాధి హామీ పనుల వివరాలను క్షేత్రస్థాయిలో ఆడిట్ అధికారులు తనిఖీ చేసి నమోదు చేసిన వివరాలను తెలియజేశారు. అక్కడక్కడ జరిగినటువంటి పొరపాట్లలో క్షేత్ర సహాయకులు జరిమానాలు విధించడం జరిగినట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీలకు పనికి తగిన వేతనం అందించడం జరిగిందని ఆ సంవత్సరంలో సుమారు కోటికి పైగా కూలీలకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమణ, ఉపాధి హామీ క్షేత్ర ఆడిట్ అధికారులు, క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**సూర్య,లింగంపేట్**



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని బారీమెజర్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర నారాగౌడ్ పట్టభద్రులు, టీచర్లను భ్యర్థించారు.మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్,టీచర్ ఓటర్ల దగ్గరకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి 55 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సోష ల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,మండల యూత్ అధ్యక్షులు సుప్పాల రాజు, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రామకృష్ణగౌడ్, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు అశోక్,బైరయ్య, భాస్కర్ గౌడ్,మండల కాంగ్రెస్ నాయకు లు కౌడ రవి, సాయిలు,కాశీరం,తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలి

**సూర్య బాల్కొండ**



విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని మన బాల్కొండ మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి అన్నారు ఆయన మంగళవారం బాల్కొండల మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వడ్డిస్తుండగా పరిశీలించడం జరిగింది మధ్యాహ్న భోజనం యొక్క వంట పాత్రలు బియ్యము కూరగాయలు శుభ్రంగా కడిగిన తర్వాతే మరియు సేఫ్టీ కమిటీ పరిశీలించిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలన్నారు అనంతరం పాఠశాలకు సంబంధించినటువంటి విద్యార్థులను మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు, ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మరియు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

**సూర్య- బిక్కనూర్**




ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదం తెలపడం చారిత్రాత్మక విషయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగిని శంకర్ అన్నారు. మంగ ళవారం మండల కేంద్రం లోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద ఎస్సీ వర్గీకరణ చేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సం వత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాటాలు చేసిందని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదం తెల పడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుడుం జీవన్, లక్ష్మణ్, దయాకర్, ఆనంద్, స్వామి, సంజీవులు, కిరణ్, ప్రేమ్, పరశురాం, నాగరాజు, దుర్గన్న, నగేష్, రామస్వామి, ఆనంద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రిని కలసిన బిజెపి మండల అద్యక్షుడు క్రాంతి

**సూర్య,లింగంపేట్**



కేంద్రమంత్రి బండి సంజయ్ ను లింగంపేట్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ కలిసారు.సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన బిజెపి అధ్యక్షుల సమావేశంలో లింగంపేట్ బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన కేంద్రమంత్రిని కలిసి ఫిబ్రవరి 19 న చత్రపతి శివాజీ జయంతి పురస్క రించుకొని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని బండి సంజయ్ ను కోరడం జరిగిందన్నారు.స్పందించిన బండి సంజయ్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ విషయం చర్చికు వచ్చే విధంగా మాట్లాడుతనని హామీ ఇచ్చారని అన్నారు.

## ఇటుక బట్టి యజమాలకు షోకాజు నోటీసులు జారీ చేసిన
# మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్

**సూర్య బాల్కొండ:**

బాల్కొండ మండల కేంద్రంలోని ఇత్వార్పేట్ ఒకటి జలాల్పూర్ లో రెండు ఇటుక బట్టి యజమానులైనటువంటి శ్రీనివాస్ వేణు మరియు ఇమ్రాన్ ఖాన్ లకు ఈరోజు షోకాస్ నోటీసులు అందజేసినట్టు మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు బడి ఈడు వయసున్న పిల్లలను బడిలో చేర్పించిన గాని వారికి రవాణా సౌకర్యం మరియు ఆహారము నీరు సరైనటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేసి బడికి పంపవలసిన బాధ్యత ఇటుక బట్టి యాజమాన్యంపై ఉందని వారు సరిగా స్పందించకపోవడంతో ఎట్టకేలకు మండల విద్యాశాఖ అధికారి షోకాజు నోటీసు లను బాల్కొండ సిఆర్పి లు అయినా ప్రభాకర్ మరియు సుమలత రజినీలచే పంపించి షోకాస్ నోటీసులు జారీ చేయడం జరిగింది ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి మరియు జిల్లా లేబర్ ఆఫీసర్ దృష్టి కూడా తీసుకెళ్లనున్నట్టు ఆయన తెలిపారు మండల పరిధిలోని జలాల్పూర్ మరియు ఇత్వార్ పేట్ లలో ఇటుక బట్టీల యజమానులు ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వారి చేత పనిచేస్తూ వారి యొక్క పిల్లలను బడికి పంపడం విస్మరించారు ఇదే సమయంలో విద్యార్థుల అపార్ కార్డుల జనరేషన్ విషయంలో విద్యార్థుల ఆధార్ కార్డులను గత డిసెంబర్ నుండి కాలయాపన చేయడంతో తీవ్రంగా పరిగణించిన మండల విద్యాశాఖ అధికారి వారికి షో కాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది బాల కార్మికుల నిర్మూలన చట్టం ఉన్నప్పటికీ ఇటుకల తయారీ కేంద్రాల వద్ద కొందరి కార్మికుల పిల్లలు



పనిచేస్తూ ఆడుకుంటూ కనిపిస్తున్నారు. దుమ్ము, దూళి మధ్య బాల బాలికలు ఉండడం వల్ల వారు వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నపని ప్రదేశంలో చిన్నపిల్లలు ఉండటం వారిని బడికి పంపక వారికి ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత యజమాని పూర్తి బాధ్యత వహించవలసిన ఉంటుందని ఆయన హెచ్చరించారు . ఇకనైనా యజమానులు బాధ్యత వహించి వారి యొక్క పిల్లలచే ఆధార్ కార్డు తెప్పించే బాధ్యత యాజమాన్యం తీసుకొని పిల్లల పేరుపై న అపార్ ఐడి జనరేషన్ లో సహకరించాలని లేకపోతే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయవలసి వస్తుంది మండల విద్యాశాఖ అధికారి హెచ్చరించారు.

## ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ప్రత్యేక వ్యూహరచన

**సూర్య నిజమాబాద్ జిల్లా ప్రతినిధి**



కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సంధర్భంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ మండల అధ్యక్షులతో మరియు కార్యకర్తలతో సమీక్ష సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, ఇందూరు జిల్లా అంటే కాషాయానికి అడ్డా అని, ఈ మధ్య జరిగిన ఢిల్లీ ఎలక్షన్స్ ఫలితాలు తర్వాత రాజకీయాల్లో చాలా రకాల మార్పులు వచ్చాయని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు 6 గ్యారంటీలు మరియు 420 హామీలతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తా అన్న నిరుద్యోగ భృతి 3000 రూపాయలు మరియు 1 లక్ష ఉద్యోగాలు ఇవ్వకపోగా ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా ఇచ్చిన హామీలో భాగంగా నిరుద్యోగ భృతిని 3000 రూపాయల నుండి నుండి 4000 వేల రూపాయలకు పెంచుతామని మరియు 1 లక్ష ఉద్యోగాలను 2 లక్షలకు పెంచి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ చేయలేదని మండిపడ్డారు. చదువుకునే విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ కూడా అమలు కాక విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారని, 317 జీవో విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు విసిగిపోయారని, ఇలా పలు రకాల సమస్యలు ఉన్నాయని, వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నించే గొంతుకలై సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడానికి పట్టబదుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గారిని మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా ఉపవైద్యాధికారి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా ఉపవైద్యాధికారి ప్రభు కిరణ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో ఉన్న ఫార్మసీ సెంటర్లో మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలం చెల్లిన మందులు ఏమైనా ఉంటే వెంటనే జిల్లా కార్యాలయానికి పంపించాలని ఫార్మాసిస్టుకు సూచించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో నీటి సమస్య విషయంపై గ్రామపంచాయతీ కార్యనిర్వాహణాధికారి మహేష్ గౌడ్ కు వివరించి యుద్ధ ప్రాతిపదికన ఆస్పత్రికి నిటి సౌకర్యాన్ని కల్పించేందుకు మరమ్మత్తులు పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి చంద్రమౌళి, డాక్టర్ దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఫార్మసిస్ట్ యాద గౌడ్ ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.






## బీబీపేట పోలీస్ స్టేషన్లో సీఐ రికార్డుల తనిఖీ

**సూర్య కామారెడ్డి/ బిబి పెట్**

కామారెడ్డి జిల్లాలోని బీబీ పేట మండలంలోని పోలీస్ స్టేషన్లో బిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు పోలీస్ స్టేషన్ పరిధిలోని జరిగిన రోడ్డు ప్రమాదాలు పూర్వ నేరస్థుల వివరాల రికార్డులను గ్రామాలలోని గస్తీ శాంతి భద్రతల అంశాలను ఎస్సై ప్రభాకర్ ను అడిగి తెలుసుకున్నారు. కొంతమందిపై నమోదైన కేసుల వివరాలతో పాటు రికార్డుల ఉన్న వ్యక్తుల అరెస్టు తప్పించుకుంటూ తిరుగుతున్న వారి వివరాలపై శ్రద్ధపెట్టాలని సూచించారు. గ్రామంలోని జిల్లా సరిహద్దు ప్రాంతాలలో పోలీసులు నిఘ పెట్టి ఎప్పటికప్పుడు పరిశీలించాలని వారు అన్నారు సాధారణ తనిఖీలో భాగంగానే పోలీస్ స్టేషన్కు రావడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టౌన్ సిబ్బంది సీఐ ప్రత్యేక సిబ్బంది ఉన్నారు.

## కలుషిత నీరు తాగి మేకలు మృతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలంలోని లచ్చపేట గ్రామంలోని రైస్ మిల్ నుంచి వెలబడుతున్న కలుషిత నీరు తాగి 10 మేకలు మృతి చెందినట్లు గ్రామ సులు తెలిపారు మండలంలోని లచ్చపేట గ్రామానికి చెందిన భూల్లె దేవయ్య రోజువారీగా మేకలను మేపటానికి తీసుకువెళ్లాడు రైస్ మిల్ పరిసర ప్రాంతంలో మేకలు వేస్తు, రైస్ మిల్ నుండి వెలువడిన కలుషిత నీరు తాగి 10 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయని బాధితు డు దేవయ్య తెలిపాడు. సంఘటనపై మాచారెడ్డి పశు వైద్యాధికారి, ఎస్సై అనిల్ కు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపాడు.

## వైద్యురాలు ఇంట్లో - 30తులాల బంగారం చోరీ.

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వైద్యురాలి ఇంట్లో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే ఖలీల్ వాడి లో నివాస ముంటున్న ఫిజియో థెరపీ వైద్యురాలు భాగ్యలక్ష్మి వద్ద పవన్, రాజు, పనిచేస్తుంటారు. వీరిపై నమ్మకంతో ఇంటి తాళాలు అప్పగించే వారు. వీరు అరునెలలుగా కొద్ది కొద్దిగా బంగారు ఆభరణాలు, కొంత నగతు ఎత్తు కెళ్తు వచ్చారు. 30తులాల బంగారు ఆభరణాలు, నగతు మాయమవడం, వీరు ఇద్దరు ఒకే సారి పని మనివేయడం తో అనుమానం వచ్చి %శ్రీ%పోలీసులకు ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఎచ్ వో రఘపతి తెలిపారు.

## ఎల్లారెడ్డి కేకేవై రోడ్డును నేషనల్ హైవేగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

### - మంత్రిని కోరిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్

**సూర్య,లింగంపేట్**



ఎల్లారెడ్డి కేకేవై రోడ్డును నేషనల్ హైవేగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర రహదారుల,బావనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ కోరారు.మంగళవారం ఆయన హైదరాబాదులోని మంత్రి చాంబర్లో కలిసి కామారెడ్డి నుండి తాడ్వాయి,ఎర్రపహాడ్, లింగంపేట్,ఎల్లారెడ్డి,పిట్లం మీదుగా వెళ్లే కేకేవై రోడ్డు 4 లైన్ రోడ్డు లేక డబుల్ రోడ్డుతో రైతులు, వాహన దారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఇట్టి కేకేవై రోడ్డును ఫోర్ లైన్ నేషనల్ హైవే రోడ్డుగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిన విషయాన్ని మల్లి మంత్రికి గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఒత్తిడి తేవాలని మంత్రిని కోరడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

## హత్య కేసులో తల్లి కొడుకులకు - యావజ్జీవ కారాగారా శిక్ష.

**సూర్య - మోపాల్**

ఒకే కుటుంబానికి చెందిన అరుగురిని హత్య చేసిన నిందుతులకు యావజ్జీవ కారాగారా శిక్ష విధిస్తూ జిల్లా కోర్టు న్యాయ మూర్తి సునీత మంగళవారం తీర్పు వెలువరించారు. ఏడాదిన్నారా క్రితం మాక్లూర్ మండల కేంద్రంలో తన స్నేహితుడు ప్రసాద్ తో పాటు వారి కుటుంబానికి చెందిన ఆరుగురిని ప్రశాంత్ అనే యువకుడు వేర్వేరు ప్రాంతాల్లో హత్య చేసాడు. అతనికి సహాకారించిన తల్లికి సైతం న్యాయమూర్తి యావజ్జీవ కారాగారా శిక్ష విధించారు.



## అర్బన్ యంయల్ఏను కలిసిన జిల్లా ఒలింపిక్ సభ్యులు.

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాదు అర్బన్ యం యల్ ఏ ధనపాల్ సూర్యనారాయణ గుప్త ను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సంఘ సభ్యులు మర్యాద పూర్వకముగా కలిసి పూల బొకే, శాలువా తో సన్మానించారు. ఈ సందర్బంగా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి క్రీడాలా అవసరాలు క్రీడాలకు కావాల్సిన వసతులు క్రీడాకారులను తయారు చేయడానికి కావాల్సిన వసతుల గురించి వివరించారు. అలాగే నిజామాబాదు పాత కలెక్టర్ మైదానం ను కూలగొట్టిన కలెక్టర్ భవన సముదయాన్ని చదును చేసి ఇండోర్ స్టేడియం ను నిర్మించాలని, అలాగే 400 ట్రాక్ లైన్ వేయడానికి కృషి చేయాలని తెలిపారు.అలాగే గంగస్థాన్ లో ఒలింపిక్ సంఘ భవనానికి కేటాయించిన 600 గజాల స్థలాన్ని భూకబ్జా దారులనుండి కాపాడాలని సూచించారు. అర్బన్ యం యల్ ఏ మాట్లాడుతూ తప్పకుండ క్రీడాలా అభివృద్ధి కీ తనవంతు కృషి చేస్తానని అసెంబ్లీ లో కూడా స్టేడియం గురించి మాట్లాడానని అన్నారు. భూకబ్జా దారులు ఎంతటి వరైనా వదిలేది లేదని అన్నారు. ఒలింపిక్ అసోసియేషన్ సంఘ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి మంత్రి కలిసి క్రీడాలను అభివృద్ధి కోసం జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని స్టేడియం నిర్మించాలని కోరుదామని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య చైర్మన్ అంద్యాల లింగయ్య, ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భక్తవస్థలం, గాధరి సంజీవరెడ్డి, సంయుక్త కార్యదర్శి అబ్దుల్ ఒమార్, సంఘ సభ్యులు జావేద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.